క్లుప్తంగా

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



చిల్పూరు: మండలంలోని ఫత్తేపూర్ పంచాయతీ పరిధిలోని నూనావత్‌తండాకు చెందిన అభిరామ్(6) ఇటీవల కుక్కల దాడిలో మృతి చెందాడు. కాగా, బుధవారం బీజేపీ నాయకుడు గుగులోత్ మధునాయక్ బాలుడి తండ్రి మధును పరామర్శించి రూ. 2వేల సాయం అందజేశాడు. ఆయన వెంట భూక్య అరుణ్, అరవిందు, తరుణ్, రాజశేఖర్, సురేందర్, రమేష్, శ్రీను పాల్గొన్నారు.

కేసిరెడ్డిపల్లిలో..

బచ్చన్నపేట: మండలంలోని కేసిరెడ్డిపల్లిలో గూడెం యాకూబ్ ఇటీవల మృతి చెందాడు. కాగా, గ్రామానికి చెందిన నాంపల్లి సోమాచారి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి రూ.5వేల సాయం అందజేశారు. కాపర్తి హరిప్రసాద్‌గుప్తా, గాలి తిరుపతి ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి..



జఫర్‌గఢ్: మండల కేంద్రానికి చెందిన కోమటి రమేశ్ ఇటీవల మృతి చెందాడు. కాగా, రమేశ్‌తో కలిసి చదువుకున్న 1991–92 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.23 వేల సాయం అందజేసి స్నేహితుడి కుటుంబాన్ని పరామర్శించారు. కుల్లా గోవర్ధన్, కుంభం చంద్రమోళి, దుబ్యాల శ్రీనివాస్, ఈగ సుధాకర్, బజ్జూరి రాజు, సుధాకర్ తదితరులు ఉన్నారు.

దేవరుప్పులలో..



దేవరుప్పుల: మండల కేంద్రంలో అకాల మృతి చెందిన తోటకూరి ఐలమ్మ, చింత సర్వమ్మ కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు, పీఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలుకూరి నర్సయ్య, రెడ్డిరాజుల రమేష్, కిష్టయ్య, తోటకూరి రమేష్, మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ ,ప్రకాశ్, గొడిశాల శ్రీను, ఉప్పలయ్య, పత్తెపురం శేఖర్ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



జనగామ రూరల్: జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు భూక్య చందు నాయక్, ప్రధాన కార్యదర్శి సురేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏఓ రవీందర్‌కు వినతి పత్రం అందజేశారు.

సన్మానం



కొడకండ్ల: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సింగరం రవీందర్ బుధవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్లన్నకు బొకే అందజేసి సన్మానించారు.

స్వచ్ఛమైన తాగునీరు అందించాలి

బచ్చన్నపేట: గ్రామాల్లో ప్రతీ ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ వర్షాకాలంలో తాగునీటి పైపులైన్ లీకేజీ లేకుండా చూడాలని అన్నారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్‌కేంద్రంలోని వెహికిల్ అండర్‌పాస్ వద్ద జాతీయ రహదారి బ్రిడ్జిపై ఏర్పాటు చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఫ్లెక్సీని చింపిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు రాజేష్‌నాయక్, అంబటి కిషన్‌రాజ్ కోరారు. ఈమేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బుధవారం రాత్రి సీఐ ముస్కు రాజుకు ఫిర్యాదు చేశారు.

విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి



పాలకుర్తి: పుస్తకాలు, యూనిఫాంలు అందజేస్తున్న డీఆర్‌డీఓ మొగులప్ప



లింగాలఘణపురం: పుస్తకాలు అందజేస్తున్న ఎంపీపీ జయశ్రీ, స్పెషల్ ఆఫీసర్ లత



జనగామ: యూనిఫాంలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ రాంచందర్



దేవరుప్పుల: ప్రతిభావంతులకు నగదు ప్రోత్సాహకాలు అందించిన పృథ్వీరెడ్డి



జఫర్‌గఢ్: ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బడిగంట మోగిస్తున్న హెచ్‌ఎం సురేశ్



చిల్పూరు: సమావేశంలో తహసీల్దార్ సరస్వతి



చిల్పూరు: చిన్నపెండ్యాలలో ప్రార్థన చేస్తున్న విద్యార్థులు

పాలకుర్తి: పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని చేపట్టి కృషి చేస్తోందని డీఆర్‌డీఓ మొగులప్ప అన్నారు. పాలకుర్తి జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం శోభారాణి అధ్యక్షతన నిర్వహించిన పాఠశాలల పునఃప్రారంభ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యూనిఫాంలు, పుస్తకాలు, నోట్ బుక్స్ అందజేశారు. దీపిక, జయంతి, నర్సయ్య, నర్సింహారావు పాల్గొన్నారు.

పాఠశాలలు పునఃప్రారంభం

లింగాలఘణపురం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ముఖ్యంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు ప్రత్యేకంగా పని చేయాలని ఎంపీపీ చిట్ల జయశ్రీ కోరారు. బుధవారం పాఠశాలలు పునఃప్రారంభమైన సందర్భంగా మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చితంగా యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు అందజేశారు. నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి, మండల స్పెషల్ ఆఫీసర్ లత, ఎంపీడీఓ జలేందర్‌రెడ్డి, స్థానిక హెడ్మాస్టర్ మల్లికార్జున్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పుష్పకుమారి, కస్తూర్బా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ, పీఎస్ హెడ్మాస్టర్ మార్తా, ఏదునూరి పద్మ పాల్గొన్నారు. అదే విధంగా నవాబుపేటలో బడిబాట కార్యక్రమంలో ఎంపీటీసీ సిద్దు పాల్గొని విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు అందజేశారు. హెడ్మాస్టర్ సత్యనారాయణ, ఏఏపీసీ చైర్మన్ లక్ష్మి పాల్గొన్నారు.

సమస్యలు తీర్చేందుకు ప్రభుత్వం చర్యలు

రఘునాథపల్లి: పాఠశాలల్లో సమస్యలు తీర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాస్ కోరారు. బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా మేకలగట్టు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీఓ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంపీటీసీ భిక్షపతి మాట్లాడారు. హెడ్మాస్టర్ సమ్మయ్య, ఉపాధ్యాయులు చక్రదర్, రవికుమార్, అన్నపూర్ణ, స్వప్న, పరీన్, సబీనా పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ..

జనగామ: పట్టణంలోని ధర్మశాల, హరిజన కాలనీలోని ప్రాథమికోన్నత పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు విద్యార్థులకు పంపిణీ చేసినట్లు 16వ వార్డు కౌన్సిలర్ గాదెపాక రాంచందర్ తెలిపారు. పాఠశాలలు పునః ప్రారంభం సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాల హెచ్‌ఎం ఎస్. రాములు, పాఠశాల కమిటీ అధ్యక్షురాలు అరుణ, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేయాలి

చిల్పూరు: ప్రభుత్వ బడులు బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎంపీటీసీ సాదం నర్సింహులు కోరారు. మండలంలోని కృష్ణాజీగూడెం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పాఠశాలల పునఃప్రారంభంలో భాగంగా బుధవారం మొదటి రోజు హాజరైన విద్యార్థులకు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నియోజకవర్గం ఇన్‌చార్జ్ మారపాక రమేష్ పెన్నులతో పాటు స్వీట్లు పంపిణీ చేశారు. హెచ్‌ఎం చిదురాల కర్ణాకర్, సాదం భీమన్న, ఉపాధ్యాయులు శ్రీదేవి, రవికిరణ్, శైలజ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు మరింత కృషి చేస్తే అద్భుత ఫలితాలు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నందున విద్యాపరంగా ఉపాధ్యాయులు మరింత కృషి చేస్తే విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధిస్తారని తహసీల్దార్ సరస్వతి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వాగత దినోత్సవ వేడుకలు విద్యాశాఖ మండల నోడల్ అధికారి గోవర్ధన్, మండల ప్రత్యేకాధికారి బుద్దే విక్రమ్‌ల ఆధ్వర్యంలో హెచ్‌ఎం దాసి శ్రవణ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మోగిన బడిగంట..

పాఠశాలల్లో బడిగంట మోగడంతో పిల్లలు ఉత్సాహంగా పాఠశాలలకు హాజరయ్యారు. చిన్నపెండ్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారని హెచ్‌ఎం సంపత్ తెలిపారు.



కొడకండ్ల: విద్యార్థులకు స్వాగతం పలుకుతున్న టీఎస్‌ఆర్‌ఎస్ ఉపాధ్యాయులు

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

కొడకండ్ల: ప్రభుత్వ పాఠశాలల్లోనే నిష్ణాతులైన ఉపాధ్యాయులచే మెరుగైన విద్యా బోధన ఉంటుందని ఎంపీపీ జ్యోతి, ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకయ్యలు అన్నారు. మండలకేంద్రంలోని టీఎస్‌ఆర్‌ఎస్, ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన నూతన విద్యా సంవత్సర ప్రారంభ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. మండల ప్రత్యేక అధికారి రవీందర్, ఎంపీడీఓ నాగశేషాద్రి సూరి, ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్‌కుమార్, హెచ్‌ఎం ప్రభాకర్, ఏపీఎం సత్యనారాయణ పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో.

జఫర్‌గఢ్: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఎంపీపీ రడపాక సుదర్శన్, జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్ పేర్కొన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని తమ్మడపల్లి (ఐ), తిమ్మంపేట, జఫర్‌గఢ్ తదితర పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ సర్పంచ్ మంద మల్లేష్, హెచ్‌ఎంలు గణేష్‌రెడ్డి, శాంతకుమారి, మంగు జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేత

తరిగొప్పుల: వేసవి సెలవులు ముగియడంతో ప్రభుత్వ పాఠశాల పునఃప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని పలు పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను జెడ్పీటీసీ ముద్దసాని పద్మజావెంకట్‌రెడ్డి పంపిణీ చేశారు. మండల నోడల్ ఆఫీసర్ వాంకర్ రాంచందర్, ఎస్‌ఎంసీ చైర్‌పర్సన్ సుజాత,హెచ్‌ఎం రాంమోహన్ పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: ప్రభుత్వ పాఠశాలల్లోనే శిక్షణ పొందిన ఉత్తమ ఉపాధ్యాయులచే మెరుగైన విద్యాబోధన లభిస్తుందని ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి అన్నారు. మండలంలోని పోచన్నపేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా ఏఏపీసీ చైర్మన్ దంతూరి బాలమణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీఓ రఘురామకృష్ణ, మండల నోడల్ అధికారి డీవీఎల్‌ఎన్ మూర్తి, ఎంపీటీసీ అరుణ, ఏపీఎం నాగేశ్వర్‌రావు, పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం శ్రీరాంగిరీష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలందరూ ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తాటికొండ గ్రామంలో జెడ్పీఎస్‌ఎస్, ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన నూతన విద్యాసంవత్సరం ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంలు అందజేశారు. జెడ్పీఎస్‌ఎస్ హెచ్‌ఎం రాజేందర్, పీఎస్ హెచ్‌ఎం సునీల్, రాములు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యాబోధన

దేవరుప్పుల: ప్రభుత్వ పాఠశాలల్లోనే ఆయా తరగతులకు అనుగుణంగా సామర్థ్యంతో కూడిన మెరుగైన విద్యాబోధన సాధ్యమని ఓయూ జేఏసీ వ్యవస్థాపక సభ్యుడు ఇప్ప పృథ్వీరెడ్డి అన్నారు. మండలంలోని సింగరాజుపల్లి హైస్కూల్‌లో పదవ తరగతి ఫలితాల్లో టాపర్‌గా నిలిచిన జోగు కావ్య(9.8), 9.7 జీపీఏ సాధించిన బెల్లె సాహితి, బేతి వైష్ణవీలకు రూ.10,000 నగదు పారితోషికంతోపాటు జ్ఞాపికలను అందజేసి అభినందించి మాట్లాడారు. ప్రధానోపాధ్యాయురాలు జి.కళావతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

స్కావెంజర్లు, అటెండర్లను నియమించాలి

జనగామ రూరల్: ప్రతి పాఠశాలకు స్కావెంజర్లు, అటెండర్లు నియమించాలని ఎంపీపీ మేకల కళింగరాజు కోరారు. మండలంలోని శామీర్‌పేట గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు సుధీర్‌రెడ్డి, పాఠశాల కమిటి చైర్మన్ మమత, భాను, ఫాతిమా మేరీ,జ్యోతి, ప్రేమలత, చంద్రకళ పాల్గొన్నారు.



జఫర్‌గఢ్: విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సుదర్శన్



తరిగొప్పుల: పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన జెడ్పీటీసీ పద్మజ



బచ్చన్నపేట: బుక్స్ పంపిణీ చేసిన ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి



స్టేషన్‌ఘన్‌పూర్: పుస్తకాలు పంపిణీ చేస్తున్న వైస్‌ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి



చిల్పూరు: విద్యార్థులను పెన్నులు పంపిణీ చేస్తున్న మారపాక రమేశ్

విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట

● ఎమ్మెల్యే కడియం శ్రీహరి



విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు అందజేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే తదితరులు

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని ఛాగల్లు జెడ్పీఎస్‌ఎస్‌లో బుధవారం బడిబాట స్వాగత దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కడియం మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రత్యేక చొరవతో పనిచేస్తున్నామని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం కృషి చేయాలని ఆయన సూచించారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు: ఎంపీ కడియం కావ్య

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా రూపొందుతున్నాయని, ప్రభుత్వ బడుల్లో మెరుగైన సౌకర్యాలు, అర్హత, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యాబోధన ఉంటుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. తాము కడియం ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రాప్ అవుట్ స్టూడెంట్స్‌ను బ్యాక్ టు స్కూల్ కార్యక్రమాన్ని చేపట్టామని, ఎంపీగా ఎన్నికైన తర్వాత మొదటి కార్యక్రమం చదువుకు సంబంధించిన బడిబాట కావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, యూనిఫాంలు అందించారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్‌కుమార్, డీఈఓ రాము, ఏసీపీ భీమ్‌శర్మ, ఎంపీపీ కందుల రేఖ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డీటీ విజయ్‌కుమార్, మండల నోడల్ అధికారి కొమురయ్య, ఎంపీడీఓ ఉమాదేవి, సీడీపీఓ ఫ్లోరెన్స్, ఏపీఎం కుమార్, కార్యదర్శి అశ్విన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మిషన్ భగీరథ నల్లాల సర్వే

పాలకుర్తి టౌన్: మండలంలోని అన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ఎన్ని ఉన్నాయో సర్వే చేస్తున్నామని ఎంపీడీఓ రాములు తెలిపారు. బుధవారం ఆయన పలు గ్రామాల్లో సిబ్బంది చేపట్టిన సర్వేను పరిశీలించారు. మిషన్ భగీరథ ద్వారా నీళ్లు వస్తున్నాయా, కనెక్షన్ ఉందా లేదా తదితర వివరాలను సేకరించాలని సూచించారు. జీపీ కార్యదర్శి వెంకటేశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

సిద్ధేశ్వరాలయంలో వేలం



వేలంపాట నిర్వహిస్తున్న ఈఓ చిందం వంశీ

బచ్చన్నపేట: మండలంలోని కొడవటూర్ గ్రామంలోని స్వయంభూ సిద్ధేశ్వరాలయంలో వివిధ హక్కులకు వేలం నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి చిందం వంశీ తెలిపారు. బుధవారం ఆలయ ఆవరణలో వేలం నిర్వహించిన అనంతరం వంశీ మాట్లాడారు. వేలంలో హక్కు దక్కిచ్చుకున్న వారి కాలపరిమితి ఒక ఏడాది ఉంటుందన్నారు. పూజా సామగ్రి రూ.13,05,116లకు బైరగోని పవన్‌గౌడ్, కొబ్బరి ముక్కలు పోగు చేసుకొనేందుకు రూ.1,35,000లకు పందిల్ల అమరేశ్వర్‌లు వేలం పాడి హక్కు దక్కించుకున్నారని తెలిపారు. తలనీలాలు పోగు చేసుకొనేందుకు, లడ్డూ, పులిహోర తయారీకి వేలం వేయగా సరైన వేలంపాట రానందున వాయిదా వేశామని, త్వరలో నిర్వహిస్తామని చెప్పారు. ఈ వేలం కార్యక్రమానికి దేవాదాయ ధర్మాదాయ భువనగిరి డివిజన్ ఇన్‌స్పెక్టర్ బి.సుమతి పరిశీలకులుగా హాజరు కాగా ఆలయ మాజీ చైర్మన్ గాలి కృష్ణ, ఆలయ ప్రధాన పూజారి ఓంనమశివాయ, అర్చకులు చండీశ్వర్, సదాశివుడు, జూనియర్ అసిస్టెంట్ చల్ల రాజేందర్ రెడ్డి, మధు, లక్ష్మీకాంత్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

‘సరస్వతి శిశుమందిర్’లో గాయత్రి యజ్ఞం



జనగామ: విద్యా సంస్థలు వేసవి సెలవులు ముగించుకుని మొదటి రోజు పునఃప్రారంభ సమయంలో పట్టణంలోని బీరప్పగడ్డ ఏరియా సరస్వతి శిశుమందిర్‌లో బుధవారం గాయత్రి యజ్ఞం నిర్వహించారు. వేద పండితులు విష్ణుశర్మ మంత్రోచ్ఛరణల నడుమ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులకు విద్యా బుద్ధులు, జ్ఞానం కలుగాలని కోరుతూ నిర్వహించిన యజ్ఞంలో తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానాచార్యులు ఈ.బాల్‌నర్సయ్య, శైక్షనిక్ ప్ర ముఖ్ చింతకింది కృష్ణమూర్తి, పాఠశాల అధ్యక్షుడు బుస్సా సిద్దేశ్వర్, కార్యదర్శి రమేష్, సభ్యులు బచ్చు బాల్ నారాయణ, గునిగంటి రామకృష్ణ, ఆచార్యులు కొత్తపల్లి స్వప్న, సీహెచ్ క్రిణ్ణవేణి, ఎస్.అర్చన , జి.శిరీష, సంధ్య, తల్లిదండ్రులు పర్వీన్, స్వాతి, సంతోష, శ్రీవాణి, సరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

పిల్లల సంఖ్య పెంచాలి

బచ్చన్నపేట: అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్యను టీచర్లు పెంచాలని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతీ బుధవారం అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీలో భాగంగా కేంద్రాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పలువురు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా విద్యాబోధన సాగించాలి



ప్రార్థనలో ఫాదర్ దిలీప్‌కుమార్, విద్యార్థులు

దేవరుప్పుల: ఆయా విద్యాసంవత్సరంలో ఉన్నత చదువులకు వెళ్లేందుకు సత్ఫలితాలు వచ్చేందుకు ఉపాధ్యాయులు ప్రణాళికబద్ధంగా బోధన కొనసాగించాలని ఫాదర్ దిలీప్‌కుమార్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు ఆధ్వర్యంలో పాఠశాల పునఃప్రారంభ ప్రార్థనలు చేసి.. కొత్త, పాత విద్యార్థులను ఆశీర్వదించారు. ఏ రంగాల్లో రాణించాలన్నా విద్య కీలకమని, ఇందుకు ప్రతీ విద్యార్థి తమ పరిసరాల్లో బడీడు పిల్లలు ఉంటే పాఠశాలలో చేరేలా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థి దశ నుంచే సామాజిక స్పృహ కలిగితే భవిష్యత్‌లో తమ కుటుంబం, సమాజ హితం కోరే సాధకులుగా మారుతారని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖాజా, మదన్‌మోహన్, కృష్ణా, పాషా, అనిత, విజయలక్ష్మి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అనుమతులు రద్దు చేయాలి



మాట్లాడుతున్న రమేశ్

దేవరుప్పుల: స్థానిక అవసరాల పేరిట చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్లకు ఇచ్చిన ఇసుక తరలింపు అనుమతులను సత్వరమే రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యుడు సింగారపు రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కొన్నేళ్లుగా చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్ల నిర్మాణ పనులు గోదావరి ఇసుక తెచ్చుకొని పనులు కొనసాగిస్తున్న క్రమంలో ఇక్కడి కొద్దిపాటి వనరులపై కాంట్రాక్టర్ల నజర్ తగదన్నారు. కోలుకొండ–గొల్లపల్లి వాగుల్లో నిర్మించిన చెక్‌డ్యామ్‌లు వాగు ప్రవాహాన్ని నిలుపుదల చేసి ఆయా ప్రాంతాల్లో భూగర్భజలాలు పెంచేందుకు దోహదపడుతున్నాయన్నారు. ఇలాంటి ప్రాంతాల్లో ఉన్న ఇసుకను మేటల పేరిట తొలగించే సదరు అధికారుల కుట్రలు తగవన్నారు. ఇప్పటికైనా అన్నదాతల భవిష్యత్ కోసం సత్వరమే రిజర్వాయర్లకు ఇసుక తరలించే అనుమతులు రద్దు చేయకుంటే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీపీఎం మండల నాయకులు ఇంటి వెంకటరెడ్డి, గద్దం యాదగిరి, నల్ల కిష్టయ్య, బక్క యాదగిరి పాల్గొన్నారు.

చీటకోడూర్ వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి



కొమ్మూరికి వినతిపత్రం అందజేస్తున్న ప్రజలు

జనగామ రూరల్: మండలంలోని చీటకోడూర్ వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మరిగడి, చౌడారం, చీటకోడూర్ గ్రామస్తులు, యువకులు కోరారు. ఈ మేరకు డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి బుధవారం వినతి పత్రం అందజేశారు. గ్రామస్తులు యాసారపు కర్నాకర్, సలేంద్ర కొమురయ్య, శ్రీనివాస్, మౌనిక, రమేష్, మధు, రాజు, కార్తీక్, ప్రవీణ్, విష్ణు, కాంగ్రెస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.